జమాబంది. దండకము

కొలచూరి నాగన్న కవి

ప్రకాశకుడు
[illegible]

PRINTED BOOKS

[illegible]

[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible] 1897
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
1946 [illegible]
[illegible]
[illegible]

[illegible]

జ మా బ ం దీ ద ం డ క ము

కుందూరి దాసన్న కవిప్రణీతము

శ్రీమన్ మహా కుక్కుటేశాంక సౌధా గపీఠస్థితా శాంకరీ రాజ రాజేశ్వరీ దేవి హుంకారిణీ సావధానంబుగా మన్మథాబ్దంబువం దావకా వాసమౌ పీఠికాపట్టణాఖండ రాజ్యంబునన్ శ్వేతవస్త్రుల్ జమాబంది సేయంగ నందౌ చమత్కారముల్ దండకంబొప్పగా జెప్పెదన్ దివ్య చిత్తంబునన్ దెచ్చి నా తప్పులన్ గాచి రక్షింపవే గౌరీ నీకుం ప్రమోదంబుగా వందనంబాచరింతున్ మహా దేవి వైశాఖమాంసాంత్య పక్షంబునం గ్రాంటుగారొప్పగా కాకినాడం ప్రవేశించి యామీనులన్ ఫైసలా సేయగా వారి గ్రామంబులన్ వారినిం వారినిర్ణీ శీఘ్రమేరమ్మటంచున్ హుకుం వ్రాయగా వారు తత్కాలమందే ప్రయాణంబుగావించి యా కాకినాడం ప్రవేశించి, యామీను షేష్కారులున్ తాబెదారుల్ ప్రమోదంబుగా బంధుగేహంబులందున్ బసల్ సేసి యా రేయినే శ్రీనివాసయ్యనుం, జిడ్డు లక్ష్మయ్యనుం, వేంకటానందరాయున్ నిరీక్షించి సంతోషిత స్వాంతులన్ జేసి మనార్డుదస్త్రిలతో హాజరైనట్టి కర్ణాలు వేవేగ రామేడకున్ బోయి యా శ్రీనివాసయ్యగారిన్ విలోకించి, గ్రామంబుఁన్ గ్రామ కర్ణంబులన్ బాయ వారీనిపేరస్తు వ్రాయించినం వారు తత్కాలమందే శిరస్తామదగ్గార్ల రప్పించి తాణాకు నౌక్రొక్కరిన్ లెక్కలం బుచ్చుకొమ్మంచు నిర్ణీతమున్ జేయగా వారు కాలాగ్నిరుద్రాకృతుల్ దాల్చియున్నారు సంకోచముల్ మాని కాఠిన్య వృత్తిన్ యసాధ్యంబులై కర్తకర్మక్రియాభావమైనట్టి లెక్కల్

---

* కుందూరి దాసన్న కవి ఆరువేల నియోగి బ్రాహ్మణుడు. ఈ దండకము క్రీ. శ. 1835 సం॥ మార్చి 30 తేదీన ప్రారంభమైన మన్మథనామ సంవత్సరంలో ఆనాడు రాజమహేంద్రవంజిల్లా అని వ్యవహరించబడిన గోదావరిజిల్లా కాకినాడలో జరిగిన జమాబందీని గూర్చినది. అప్పటి కలెక్టరు పేరు పాట్రికుగ్రాంటు దొర. ఈ దండకము మొదటిసారి 1897 సం॥ లో బెజవాడ వాణీ ముద్రాక్షరశాలలో ముద్రింపబడినది.

—దిగవల్లి వేంకటశివరావు

సమూనాల్ బనాయించి యా యా ప్రకారంబుగా వ్రాసి తెండంచు నిండారు కోపంబుతో జెప్పి బంట్రోతులన్ బిల్చి శానాలవారుండ వేర్వేర జాగా నిరూపించుడీ యంచు బల్కన్ మహావ్యాఘ్ర భల్లూక చర్మోద్భవాసహ్యదుర్వాసనా వాసితోత్కృష్టశాలాంతరాళంబులో వాయురుద్రాగ్నిదైత్యాది కోణంబులన్ దున్కి పట్టొప్పగా జెప్పగా వారు జన్మాంతరాపూర్వపుణ్యావశిష్టంబు యీరీతి భుక్తంబునన్ వచ్చె నంచున్ వినోదించి యచ్చోట గూర్చుండి యాలోచనల్ మాని యా లెఖ్ఖలన్ వ్రాయగా వ్రాయగా నేమియుంగాకనే మేరుతుల్యంబులై ఫారముల్ ఫారముల్ గాగ గ్రీష్మంబుభీష్మంబుగా వేయుచో పర్ణ శాలాంతరాళంబులో నుండగాలేక నాపన్నులై పన్నగా తత్ప్రదేశ ప్రభామధ్యభాగంబునన్ జేరి తత్రస్థిత బ్రాహ్మణానీతమైనట్టి నానా విధానేక కూపోద్భవంబైన శీతోదకం బాగళాత్తంబు ముమ్మాఱు నల్మాఱునున్ ద్రావి నిద్రా సమాసక్తులై యచ్చటన్ తాళపత్ర ప్రకల్పామితాఖండ శయ్యాంత మందిష్టికల్ తల్గడాల్ చేసి నిద్రింప నచ్చో దఫేదారునింబిల్చి కర్ణంబులన్ బిల్వమన్నంత వేలంక కోలంక కర్ణం। కుమారపూరు కర్ణం। ఫక్రుద్దీనుపాలెం పిఠాపూరుకంద్రాడ చిత్రాడ కర్ణం। హరేగెద్దనాపల్లి రాపర్తి కొత్తూరు చందుర్రు సోమాగితుర్రూ అమీన్ బాద వుప్పాడ గోపాలపట్నం హరే పైడి కొండా యటంచున్ మహోద్దండకోపంబుతో నాభటుల్ బిల్వగా దత్తరంబంది మేల్కాంచి రామా హరేకృష్ణ యీ కష్టమేమంచునుం లేచి చప్పట్ల చే వారిలో వారినిన్ లేపి దస్త్రంబులుం బుడ్లు చేబూని పై బట్టలుం జారిపో కాగితాలూడగా సైకతోష్ణంబునం కాళ్లునుం వ్రేళ్లునుం గాలగావచ్చి సర్వాంగముల్ చంచలించన్ మహాభీతిచే గద్గదంబొప్పగా యా శిరస్తా ఖచేరిలో గూర్చున్న లక్ష్మయ్యనుంజూడగా మీఱు యేమేమి లెఖ్ఖల్ తయార్ చేసినారో వడిందెండిదెండిచ్చటన్ నిద్రగావింపగావచ్చినారా! భళీ మంచిదీరోజుకుం గాచినామెప్పుడున్

---

*అమీను – రివిన్యూ ఉద్యోగి. పోలీసు అమీనులుకూడ ఉండేవారు. తాణా అమీను కార్యాలయం. సర్కారు క్రిందనున్న జమీందారు గ్రామాలశిస్తులు వసూలు వగైరాలకు అమీనులను నియమించేవారు. పేష్కారు– అమలుదారు అనే తాశీల్దారు క్రింద తాలూకా రివిన్యూ ఉద్యోగి.

తోమ్మిదా ఘంటవేయంగ తత్పూర్వమే హాజరై లెఖ్ఖలుంవ్రాసి యా రేయి పూర్వోక్తకాలంబునే వెళ్ళగా నిశ్చయించాము యీ మధ్యకాలంబులో కాలముం జాలముంజేస్తిరా గట్టిగా శిక్షచేయింతు నంచున్ వడిన్ జెప్పగా వారు శాలాప్రవేశంబుగావించి తత్ప్రాంతమం దింపుగా చుట్టలంగాల్చుచున్ బట్టలుంగట్టుచుం ఆకులుం జుట్టుచున్ పోకలుం గొట్టుచుం బుర్రలం జాటుగా దీసి చూర్ణంబులం బీల్చుచుం సూర్యునింజూచి యేవేళకుం బ్రొద్దుబోదీ జమాబందిలో నే దివం బాఉజాముల్ ఖరాగాను యీ దుష్టు డేమిచ్చినం రాత్రి శీఘ్రంబుగా ఘంటలుం వేయజాలండటంచున్ విచారింపగా దైవ యోగంబుచే రాత్రిజామొక్క కల్పంబుగాబోవ కారాగృహంబుల్ విసర్జించు ఖైదీల చందంబునన్, పంజరాల్నుండి యేతెంచు మేత్రలామచిల్కల్ వలెన్. సంతలో వాన మొత్తంగ బర్వెత్తు దేవాం గులుంబోలె, పర్వెత్తి పేర్పేక వో రామరాజా వడింరమ్మ వో పద్మ రాజా సరే రావేవదేమయ్య యో సత్తిరాజా పరున్నావు నిద్రెట్టు బట్టిందయా, బాపిరాజా భళీ, మేడ చీడీలపై నిదగావించినారెవ్వరో లేపుమా బుచ్చిరాజా పరాయీలు గారండఉన్ బంధువుల్ గాన వారిన్ విసర్జించుటల్ నీతిగాదయ్య, యో కామరాజా శిరాబుద్ది దత్త్రుంబు రూల్గ్రయున్ దెస్తివా, భీమరాజా గడుం బ్రొద్దుబోయెం గదా నల్లమందెయ్యరా నీకు దేహంబు స్వాధీనముందప్పె. వో సోమ రాజా యటంచున్ వినోదంబుగా నాల్గుతాణాలవా రొక్కమారొప్పగా పూరుజేరం బయలుదేరిరా మార్గమధ్యంబులో వారిలోవారు సంబంధులంజూచి వో హో హో వెంకయ్య వీరయ్య సోమయ్య కామయ్యగారెప్పుడో వస్తిరీ కాలమందీ జామాబందిలో మిమ్ములం జూడగల్గెంగదా, మీరు మీ పుత్రులుం మిత్రులుం నిత్యసంతుష్టులై బాగుగా నున్నవారేగదా, మీ కృపన్ మీరు బాగుంటిరా, తావ కానుగ్రహ వ్యాప్తిచే, మిమ్ములన్ కోటిఫల్యందు సోమన్నతీర్థంబులో జూచితిం, నాటికింనేడుగా తీర్థమధ్యంబులో స్త్రీసమేతంబుగా బంధు సందర్శనంబాయె, మూన్నాళ్ళు, ఇచ్చోట నాల్గైదు మాసంబులుం

గల్లు వారెవ్వరో మంత్రి బ్రహ్మయ్య, మా భావకుం భావ పేరయ్య పుత్రుండవా నాయనా నీవు, మీతల్లి బాగున్నదా చిన్న నాడల్ల పేరూరిలో జూచితిం, నాటికిం నేడు నే నెవ్వరో నీకు గ్రాహ్యంబు లేదైన, మీ తల్లి మేనత్తకుం బుత్రుడైనట్టి కామయ్య మా మామ వేంకయ్యకుం భావ మేనల్లుడుంగాన బాంధవ్యముండూర మా రాక పోకల్ సదా లేక మీరెవ్వరంచుం విచారింపగావచ్చె మీ తమ్ముడా రాజమహేంద్ర పట్నంబులో పెద్దబాజారునన్ తూర్పుభాగంబునన్ కాపురంబున్న కోటప్ప మీరందరున్ బుద్దికిం బెద్దలే, మీరు ఏవీథి నున్నారు ఏమేమి శాకంబులుం గలవు? ఏమీ, స్వహస్త స్వయం పాకమా, పాచకాగారసిద్ధ స్వయంపాకమా, లేదు పన్నెండు గ్రామంబు లన్ వార మేకంబుగా నొక్క బాజారులో కోమటిల్లద్దికిందీసి యచ్చో సమూహా స్వయంపాక మందొక్క నాడొక్కరుం జేర్చె కాలం బుపా యంబుగా వెళ్ళబుచ్చేము, శాకంబు నాకంబునం జేరె, పాకంబుచే జిహ్వ పాకంబునన్ వచ్చె, మీరో మహాభీమలింగేశు *దేవాలయ ప్రాంతమందొక్క వి పాలయంబందు వేదండ సంఖ్యాకమా, తామ్ర ఖండంబు కేపూటకాపూట తత్కాలమందే సమర్పించి చేబియ్య మన్నంబునుం సల్లనై పుల్లనౌ కందిపప్పుల్, కడున్ వుప్పనై చెప్ప శక్యంబుగానట్టి చారుల్, విచిత్రంబుగా చిత్రమూలంబునన్ దండిగా కొయ్యగూరింపుగానట్టి పప్పుల్ మరిన్ క్రొత్తబాజారు నెయ్యి, తోలాన్నడుగొన్నట్టి మేల్ చల్లనీళ్ళుల్, ప్రమోదంబుగా రేపునుం మాపునుం మారుమాటాడ సందేమియుం లేక నయివేద్యముల్ జేసి బాజారులో నిద్రగావింపగా చక్రవాతాహతానీకమా సయికతంబావ నాతిద్వయంబొప్పగా గొప్పగా సంభవంబయిన సౌఖ్యంబు నే నేమి జెప్పంగలవాడ వెంకయ్యగారంచునుం, వారిలోవారు వార్తా విశేష ప్రభూతామితానంద మొప్పంగ గ్రామంబునం జేరి తద్రాత్రి

(* కాకినాడలోని భీమేశ్వరాలయము నిర్మించిన మా తాతగారైన దిగవల్లి తిమ్మరాజుగారి శిలాశాసనములు 1828-1831 నాటివి ఇప్పటికి ఉన్నవి.)

గోక్షీర సద్యోఘృతం బాదిగాగలుగు యా లేహ్యపానీయ ఖాద్యంబు
విష్టంబుగా భోగించి నిద్రాది భోగంబులన్ తెల్లవారంగ కాలోచితం
బుల్ నివర్తించి బాజారులో వైశ్యశాలాగ్ర భాగంబునం దొప్పుగా
కొందరా బాలవృద్ధుల్ సభల్దీర్చి గూర్చుండి ఆ పూర్వవృత్తాంత
ముల్ జెప్పుకుంచుం చిదానందులై యుండగా నంతటన్ వెండిబిళ్ళల్
ప్రకాశింప బంట్రోతు లామార్గమేవచ్చి వో హో హో కర్ణాల్
ఖులాసా కథల్ జెప్పుచున్నారు యీ రోజు లెఖ్ఖల్ తయార్ సేయ
కున్నట్టి కర్ణాలచే రెండుమూడేసి రూపాయలా తక్షణంబే వసూల్
చేసి చిత్తాను గట్టింపగా నిర్ణయంబాయెగా తొమ్మిదా ఘంటవేయంగ
రాకుండినం వారికిం గట్టిగా నాల్గు చీవాట్లటంచున్ మహాభీతినొందించి
వారేగ వో రాఘవయ్యా తయారాయ నా లెఖ్ఖ మీకుం గుమాస్తా
గదా లెఖ్ఖ వ్రాయంగ, మీకెవ్వరో మాకు మల్యాల వెంకయ్య
నాలైదు వర్షంబులన్నుంచి యేమాటరాకుండ తత్కాల కాలో
చితానందకౌశల్య చిత్తంబుచే లెఖ్ఖ వ్రాయం జవాబ్స్వాలు జెప్పంగ
శక్యుండునేగాని, యీ సాలుకు న్నాలుగైదారు గ్రామంబు లాశా
విశేషంబుచే గుత్తచేయంగ నిద్రాది భోగంబులున్ మాని సాహాయ
మున్ లేక యీరీతినేనుంటి, మీకెవ్వరో, మాకుగా జోడి శేషాచలం
పంతు లత్యంత శృంగార వేషుండు రూపంబుచే మన్మథుండౌను,
సంప్రాప్త విన్యస్త విత్తుండు శ్రీరంగనాథానుభక్తుండు లౌక్యాదివిద్యా
విశేషాగ్రగణ్యుండు యీ లెఖ్ఖలుం వ్రాయగా నెంత కార్యంబు
మొత్తంబుకుం నిల్వదేగాని జిల్లాకు తానొక్కడేచాలు యే లెఖ్ఖలుం
వ్రాయ, కామయ్య మీకెవ్వరో వేంకటస్వామిగారూ హరీ యేమి
చెప్పేను మా ఫూరి శిస్తైదువందల్ ఖరాగాను పన్నెండు నంబర్ల
రైతుల్గదా బాపతుల్లేవు సాల్గుజస్తాయిజారా బకాయి మొదల్
లేదు శీదాదినస్సుల్ మరేమున్నవా ధాన్యమున్ జొన్నలే ఘంటకుం
చిత్తుసాఫుల్ తయార్ శాయగావచ్చు సామాన్యులే సాలు కారేస

రూపాయలుం నిర్ణయంబాయె, నాల్గిస్తినీ వత్సరాంతంబునన్ రెండు
నిర్ణీతమున్ నాదుభత్యంబు సత్యంబుగా నాల్గురూపాయలుంబావలా
దెస్తి పద్ధానల్గణాల్ కాగితాలాయె ముమ్మారు నల్మారు నిష్కారణంబే
నమోనాల్ బనాయించి లెఖ్ఖ తానావతిన్నట్టు దుస్తామసం బొందు
చుండగ యీజాడ లక్ష్మయ్యగారొప్పగాజూచి రౌద్రంబుగా కోపమున్
చేశి మర్యాదగా శిక్షకున్ బాత్రులంజేసి నచ్చోట వాలంటరుల్ భీతి
జెందంగ యింక్కంము రెన్నాళ్ళకున్ వ్రాసునోగాని నాఖర్చుకుంలేదు
బంట్రోతులుంవచ్చి వూరూరుకొక్కొక్క రూపాయి మామూలు
మాకుండె మామూల మేకాలనిర్ణీత సంప్రాప్త మానావమానంబులుం
గల్గు మాకిచ్చినం మీకు సౌఖ్యంబటంచున్ నిరోధింపుచున్నారు
'రామా' ఖచేరి డఫేదారు మామాట సాలాణాకు తేకన్న యీమాటు
మామాటముల్ మాని యేమాటనో మాట దెస్తానటంచున్ వణం
క్కింపుచున్నాడు డిప్టీశిరస్తా ఖచేరీని యీరేయి వారాంగనాగీత
విద్యావినోదంబులా యక్షగానంబు కర్ణంబులన్ తృప్తిచెందంగ
విన్నాను యీ వేశ్యకేమిచ్చినం జాలదై నా సమర్పిస్తినీ రెండురూపా
యలుం ఖర్చుకేమించె చందాల సంఖ్యంబుగా వేశి ప్రాణంబులుం
బుచ్చుకొంటారమల్దార్లు గ్రామంబులో పెద్దకాపుల్ మహాపెద్దలుం
గానద స్తేమియున్నను చేబూనగా నివ్వరేమయ్య నాకేమియుం దోచ
దంచుం విచారింపగా ప్రొద్దుఝామాయె వో హో హో కాలంబతి
క్రాంతమయ్యెంగదా లెండిలెండంచు వేవేగమే స్నానదానాది నిత్యో
త్సవం బాచరింపంగ సంధ్యాద్యనుష్ఠాన నైవేద్యముల్ జేసి యీ మేడ
కుంబోవుచో పెద్దలై నట్టి వారందరున్ పిన్నలంజూచి మీరందరున్
వేగమే యీ ఖచేరీకి వేంచేసి ఘుంటల్ వుపాయంబుగా నన్నిగ్రామం
బులన్ వారు కాలానికే హాజరై నట్టు వ్రాయించుడీ యంచునుం
బల్కగా వారు పై గోవమేల్ తంగనాల్ బోలె యత్యంత వేగంబుతో
నేగుచుం సన్నపుంజుట్ట లొయ్యార మొప్పంగ వెల్గించి తాంబూలమున్
వేయుచో రాత్రి కామయ్య మీరెక్కడో నిద్రగావించినా రక్కడే

మేమి చోద్యంబులుం గల్గునో చిత్రముల్ చెప్పుమన్నంత యా వార నారీలలామా చమత్కారముల్ వర్ణనీయంబులై యొప్ప నా అందమా చంద మాగోటు యానీటు యాపల్కులాతళుకులా యెంచశక్యంబె వాగ్వాణికైనం యథార్థంబుగా చెప్పడం సాక్షి కామయ్య నేనొక్కనాడా సభంజూచి మాట్లాడినం తంతకున్ బ్రేమ విస్తారమై యుండినాయందు ద్రవ్యంబుపై కాంక్ష లేదెప్పుడున్ జీతనాతంబులున్ కోశలుం పోశలాకల్ ఝరీచీరెలుం సొమ్ములుం ముమ్మరంబొప్ప ముమ్మారు నల్మారునుం ప్రీతిచేయించి యున్నట్టివారిన్ విలోకించ కేమివ్వకున్నం బ్రియంబొంది నాయందు ప్రేమాతిరేకంబుగా నుండునై తేను దానమ్మయే ప్రొద్దునం బాడు పైసాచి చందంబునన్ క్రోధ మొప్పంగ లోలోన సంక్షోభమొందంగ రా దానినుంజూడగా భీతి జన్మించె నాకున్ విలోకింపరా దిందిరాక్షీ సమానంబుకున్ వేశ్య యీ మాటకుం సాక్షి మా లెక్కలుం వ్రాయు వాలంటరే యంచునుం బ్రోవగా బిందుశీతాంశు ఖండా నినాదంబులుం తత్త్వనారాచ సంఘుంబులుం కర్ణ రంధ్రంబులం జెందె నీవేళ నేమానొ కాలాగ్ని రుద్రాకృతుల్ దాల్చియున్నారు బంట్రోతులంచుం ప్రవేశించిరా పర్ణశాలాంతరాళంబు నచ్చో భటుల్ జూచి మీరింత కాలంబు జాలంబు శాయంగ నేముండె వాక్రువ్వ శక్యంబుగాదిప్పుడే రండి డిప్టీశిరస్థా ఖచేరీకి రాకున్న నర్ధార్ధ రూపాయి రూపాయినింజాబితా వెంబడిందెచ్చి చితానుగట్టించి లెఖ్ఖల్ తయార్ శేయుడీ, శాయకున్నంత మీపాట్లు జెప్పంగలేమయ్య మీచిత్తమన్నంత వృద్ధానుకూలంబుగా తప్ప యాతక్షణంబొప్పుగాజెప్ప వాలంటరుల్ వ్రాయులెఖ్ఖల్ విచారింపుచుం చల్ల నిర్ణీతముల్ యేమిరా దైవమా యీ జమాబందికిం నాల్గైదారుమారుల్ తయారైన లెఖ్కల్ సదా ద్రిప్పుచున్నారు, వక్షోజమధ్యస్త శల్యంబులై లెఖ్కకుందెచ్చు యీ బుచ్చి కృష్ణమ్మ పంతుల్ హరేరంగ యీ లెఖ్ఖలుం గుత్తశాయంగరాదీ జమాబందిలో

బుద్ధికాసంబు భక్షించి వెర్రివాడైన యీ వెర్రిమొర్రి జమాబందిలో లెక్కలుం గుత్తశాయందు మీరిచ్చు రూపాయి ఈ పట్టణంబందు భత్యంబుకుంజాల దీమారు వ్రాశేము కాకున్న నెవ్వానికిం జెప్పకే లేచి పోయేమటంచుం విచారింపగా గ్రామంబుకున్ నాల్గైదేశి రూపాయిలుం మళ్ళి నిర్ణీతముం జేసి లెక్క వ్రాయించుచున్నంతలో శ్వేతవక్త్రాధికారంబుకన్ పన్నెయుం వాశియుం దేజరిల్లుం శిరస్తా ప్రభుత్వంబుకున్ *ముంగమూరాన్వయుండైన లక్ష్మీనృసింహుండు దావచ్చి పెద్దాపురంబుం బ్రవేశించి యీ నాల్గు తాణాల కర్ణాలతో లేచిరమ్మంచు లక్ష్మయ్యకుం వ్రాయగా వారు సంతోషిత స్వాంతులై వచ్చినంజూచి యీ తక్షణంబొప్పగా పైసలా జేసి యీ కాపు లానందముంబొంది పట్టాలతో మెట్టపట్టాలు దిట్టంబుగా కాపు కర్ణాంబు లత్యంత సంతోషముంబొంది యీ సాలుకుం నాల్గైదు మాసంబులంనుండి రెట్టింపుగా వస్త్రిమంచుం తత్సభామధ్యభాగోద్భవానేకచిత్రవిచిత్రప్రభాయుక్తనాశ్చర్యముల్ జెప్పుకొంచుం చిదానందులై యుండిరోయమ్మ నీ దాసుడైనట్టి కుందూరి దాసయ్యనుంగాచి రక్షింపవమ్మా మహాదేవి తుభ్యం నమస్తే నమస్తే నమః ॥

---

*ముంగమూరి లక్ష్మీనర్సురావుగారు 1835-36 నుండి రాజమండ్రి జిల్లా హుజూరు శిరస్తాదారు, అయన దేశస్థ మాధ్వ బ్రాహ్మణుడు (వేపారి) గుంటూరుజిల్లా ఫ్రైకెన్‌బర్గు.

మాల్కలం లెవిన్ దొరగారు 1835 వ సంవత్సరములో ప్రారంభములో రాజమండ్రి జిల్లా కలెక్టరుగావచ్చి, -దివరకు గుంటూరుజిల్లాలో కలెక్టరు కచేరీలో మేజస్ట్రేటు మేనేజరుగా పనిచేసిన న్యాపతి శేషగిరిరావుగారిని రాజమండ్రి హుజూరు శిరస్తదారుగా నియమింపజేశారు. అయితే ఆయన త్వరలోనే ఈ పదవి వదలి మళ్ళీ గుంటూరుకు వెళ్ళిపోయారు. అప్పుడాయన స్థానంలో 1835 సంవత్సరములో ముంగమూరి లక్ష్మీనర్సురావుగారిని రాజమండ్రి హుజూరు శిరస్తదారుగా నియమించారు. ఆయన కొంతకాలం ఇక్కడ పనిచేశారు.

Guntur District 1788 - 1848 - Frykenberg.